





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
సోమవారం 6 అక్టోబరు 2025 పేజీలు 8



# కీలక పోస్టులన్నీ ఖాళీ?!

**కుంటుపడుతున్న కార్పొరేషన్ పాలన**
**స్థానికంగానూ కీలక సీట్లు గుమస్తాల చేతిలోనే**
**బదిలీలు జరగనందునే ఈ పరిస్థితి ?**

ఒంగోలు, కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరపాలకసంస్థలో కీలక పోస్టులు 'ఖాళీ'గానే కనిపిస్తున్నాయి. కీలక స్థానాల్లో ఉద్యోగులు లేకపోవడంతో పాలన కుంటుపడుతోందనే వాదన వినవస్తోంది. ఎంతో కీలకమైన ఇంజనీరింగ్ విభాగంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు మూడు ఉంటే మూడు ఖాళీగానే ఉన్నాయి. డిఈఈ దీర్ఘకాలిక సెలవులో ఉండగా, రెండు పోస్టులు ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్నాయి. అయిదు అసిస్టెంట్ ఇంజినీర్ల పోస్టులకు గాను ముగ్గురే ఉన్నారు. నగరంలో కోట్లాది నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. వీటికి సంబంధించి సరైన అంచనాలు తయారు చేసి ఇవ్వాలన్నా, జరిగే కార్యక్రమాలను పర్యవేక్షణ చేయాలన్నా ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకం. అటువంటి స్థానాలు ఖాళీగా ఉండటంతో ఆ విభాగంలో పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. డిఈఈల పనిభారం కూడా ఏఈలు మోయాల్సి వస్తోంది. 50 డివిజన్‌ల మేర విస్తరించి ఉన్న నగరంలో ఏ చిన్న అభివృద్ధి కార్యక్రమం చేయాలన్నా అది ఇంజినీరింగ్ విభాగం ద్వారానే జరగాలి. మరో కీలకమైన అంశం తాగునీటి సరఫరా. ఇది క్రమం తప్పకుండా జరగాలంటే వాటర్ వర్క్స్ విభాగం పటిష్టంగా ఉండాలి. ఇక్కడ సిబ్బంది కొరత కారణంగా నీటి సరఫరాలో సరైన పర్యవేక్షణ కొరవడిందని దిగువ స్థాయి ఉద్యోగులు వాపోతున్నారు. ఇక స్ట్రీట్ లైటింగ్ పనులపై సరైన పర్యవేక్షణ లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.


ఇక టౌన్ ప్లానింగ్ విభాగానికొస్తే రెండు అసిస్టెంట్ సిటీ ప్లానర్ పోస్టులు ఉంటే అందులో ఒక్కరే రెగ్యులర్‌గా పని చేస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ పోస్టులు మూడు ఉంటే ఒక్కరే పని చేస్తున్నారు. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు రెండు ఉంటే అవి కాస్త ఖాళీగా ఉండటంతో ఆస్థానంలో సచివాలయాల నుంచి వార్డు ప్లానింగ్ సెక్రటరీలకు ఇంచార్జి బాధ్యతలిచ్చారు. నగరం రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో కార్పొరేషన్ పరిధిలో అనేక రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. అయితే తగినంత మంది ఉద్యోగులు టౌన్‌ప్లానింగ్ విభాగంలో లేక పనులు మందకొడిగా జరుగుతున్నాయి. అక్రమ కట్టడాల నిర్మూలన, ప్లాన్ ప్రకారం



## సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

**- భూమి పూజలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి -**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో రూ.51 లక్షలతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి భూమిపూజ చేసి శిలాఫలకాలను ప్రారంభించారు. పట్టణంలోని ఎస్టీ కాలనీలో రూ.10.56 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న డ్రైనేజీలకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ప్రారంభించారు. 14వ వార్డు అర్బన్ కాలనీలో రూ.13 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, 3వ వార్డు శ్రీరామ్ నగర్‌లో రూ.10లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు, కొంగళవీడు రొడ్డులో రూ.18లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేసి శిలా ఫలకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుస్తున్నామని, గ్రామాల్లో, పట్టణాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనీజీలు, మౌళిక వసతుల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, జిల్లా టీడీపీ నాయకులు కుప్పా రంగసాయి, మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు, పట్టణ కౌన్సిలర్లు పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి, బిల్లా రమేష్, బూన బోయిన చంద్రశేఖర్, బోయిలపల్లి కిషోర్, వేములపాటి చంటి, కావడి గురువయ్య, ఉలాపు బాలచెన్నయ్య, అబ్బు ఓబయ్య, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాపుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

**- శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే ముత్తుముల -**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులోని బలిజ సేవా సంఘం భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోని విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాపుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, గత టీడీపీ హయాంలో నియోజకవర్గలో కాపు భవన్‌లు మంజూరు చేస్తే గత వైసీపీ పాలకులు, వాటిని నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గలోని 7 మంది కాపు సోదరులకు నామినేటెడ్ పదవులు కేటాయించామని కూటమి ప్రభుత్వం కాపుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.. ఈ సందర్భంగా కాపు సంఘం నాయకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపి, కూటమి ప్రభుత్వం వెంటే తామంతా ఉంటామన్నారు..ఈ కార్యక్రమంలో బలిజ సేవా సంఘం యగటీల రంగసుబ్బయ్య, ముఖ్య అతిధులుగా శాంతి రామ్ హాస్పిటల్ అధినేత శాంతారామ్, న్యాయవాది రామచంద్ర రావు, మాజీ జడ్పీటీసీ టీడీపీ నాయకులు కుప్పా రంగసాయి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పసుపులేటి శ్రీనివాసులు, అబ్బు ఓబయ్య, ఉలాపు బాల చెన్నయ్య, గజ్జకొండ నారాయణ, కమతం శ్రీను, నారిశెట్టి వీరమ్మ, బెల్లంకొండ విజయలక్ష్మి, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



## సముద్రంలో కొట్టుకుపోతున్న వ్యక్తులను కాపాడిన పోలీసులు, గజ ఈతగాళ్లు

8 లో...



## సంక్షోభంలో గ్రామీణ ప్రాంతాల పాడి పరిశ్రమ

- పశువులను పోషించలేమని చేతులెత్తేస్తున్న రైతులు
- తవుడు, ఎండు గడ్డి ప్రియం

4 లో...

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## హిందూ ధర్మాన్ని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది

నగరం, మేజర్‌న్యూస్ : యుగయుగాల చరిత్ర కలిగిన హిందూ ధర్మం సనాతనమైనదని, నిత్య నూతనమైనదని, అలాంటి హిందూ ధర్మాన్ని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని బాలవికాస్ జిల్లా కన్వీనర్ యల్లాప్రగడ సీతాపతి అన్నారు. ఆదివారం స్థానిక మండల సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బెల్లంవారిపాలెం, భట్టువారిపాలెం గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన వాల్మీకి జయంతి, పౌర్ణమి కార్యక్రమాలు దేవాలయాల్లో నిర్వహిస్తూ సామూహిక హారతులు, నగర సంకీర్తనలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మండల గౌరవ కన్వీనర్ అంకెం శివనాగేశ్వరరావు, రేపల్లె సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, ఆకిశెట్టి శ్రీనివాసరావు, నిజాంపట్నం నాగేంద్రం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో శ్రీ కనకదుర్గమ్మ ప్రతిమ నిమజ్జనం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మండల పరిధిలో నీ గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిళ్ళలో శ్రీ కనక దుర్గమ్మ ప్రతిమలను ప్రతిష్టించి గత 14 రోజులుగా పూజలు అందుకున్న అమ్మవారి ప్రతిమలను ఆదివారం ఘనంగా నిమజ్జనం గావించారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలోని సంకటి వారి వీధిలో కాపు సంఘం మహిళల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారిని 14 రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు.ఆదివారం సాయంత్రం మేళ తాళాలతో, కనకతప్పెట్లతో,డీజే సౌండ్స్ తో అమ్మవారిని భట్టిప్రోలు పురవీధులలో ఊరేగింపు నిర్వహించి మెయిన్ బస్టాండ్ సెంటర్ వద్ద గల వెల్లటూరు ఛానల్ లో నిమజ్జనం గావించారు.ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి పద్మ,కూరేటి ధనలక్ష్మి, కూరేటి కోటేశ్వరమ్మ,జొన్నకూ టి లక్ష్మి,పూజ్యశ్రీ,యర్రంశెట్టి వెంకాయ మ్మ, యర్రంశెట్టి వనజాక్షి,పోతన పద్మ,యర్రంశెట్టి శివ,యర్రంశెట్టి శ్యామసుందరి,పావని,కాపు సంఘం యువకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు భట్టిప్రోలులో జీఎస్టీ 2.0పై అవగాహన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో సోమవారం మధ్యాహ్నం గం 3 లకు భట్టిప్రోలు మెయిన్ రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమీపంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబులు తగ్గించి వేలాది కోట్ల రూపాయల్లో ప్రజలకు మేలు జరిగే విధంగా చేసిన జిఎస్టి 2.0 పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించుటకు గాను అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సుకు ముఖ్య అతిథిగా గౌరవనీయ వేమూరు శాసనసభ్యులు,మాజీ మంత్రివర్యులు నక్కా ఆనంద్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేయ ఉన్నారని పేర్కొన్నారు.ఈ సదస్సుకు తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అందరూ సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు రథం సెంటర్లోని మెయిన్ రోడ్డు నందు జరుగు ఈ జీఎస్టీ అవగాహన సదస్సుకు ప్రతి ఒక్కరూ మరియు వ్యాపారులు,చిరు వ్యాపారులు తప్పక విచ్చేసి,జయప్రదం చేయవలసినదిగా సాయిబాబా విజ్ఞప్తి చేశారు.

## డ్రోను సహాయంతో మద్యం బాబుల పట్టివేత



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో ఆదివారం ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలోని పోలీసు బృందం డ్రోన్ సహాయంతో చెరువు ఆరుబయట మద్యం సేవిస్తున్న మందుబాబులను పట్టుకొని వారి చేత పరిసరాలను శుభ్రం చేయించారు. పట్టుకున్న ఇరువురు మందుబాబులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు చుట్టూ పరిసరాలలో మద్యం సేవిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మందుబాబులను ఎస్సై నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి వేమూరు నియోజకవ ర్గానికి చెందిన చెందిన 13 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్‌ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో కొల్లూరు గ్రామంలోని పరిశా మౌనికకు రూ 1,07,840లు, ఈమని సుబ్బారావుకు రూ 75,000లు తన్నీరు వెంకాయమ్మ కు రూ 51,295 లు,తెల్లబాటి తేజ గారికి 41,800 లు,వేములపల్లి వెంకట సుధ కు రూ 37,142 లు,వెలగా శివపార్వతికి రూ 30,028 లు,దువ్వూరు సాయిశ్వేతకు రూ 24,746 లు,ఉన్నం రాజేష్‌కు రూ20, 000లు, బొద్దులూరుపాడు గ్రామంకు చెం దిన గొర్రిపర్తి నాగలక్ష్మి కి రూ 20,000 లు,క్రాప గ్రామంకు చెందిన తలసిల నాగ సింధుజకు రూ 89,334లు, విశారపు యశ్వంత్ రవిచంద్‌కు రూ 31,192 లు, పయ్యాల సుబ్బారావుకు రూ 20,524 లు,పైడిపాముల మరియమ్మ కు రూ 18,128 లు మొత్తం రూ 5,67,029 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు ఆదివారం అందించారు.

## విపత్తులకు ముందుండేది స్వయం సేవకులే



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: దేశంలో ఎటువంటి విపత్తు వచ్చినా ముందుగా స్పందించి సేవా కార్యక్రమంలో పాల్గొనేది స్వయం సేవకులేనని ఉమ్మడి గుంటూరు జిల్లా విభాగ్ శారీరక ప్రముఖు దామర్ల నరసింహా రావు అన్నారు. శారీరకరాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో రేపల్లె ఖండ కార్యవాహ్ ఉప్పు సాంబశివరావు ఆధ్వర్యంలో విజయ దశమి ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం పట్ల స్వయం సేవక్ సంఘ్ పాత్ర ఏ విధంగా ఉంటుందోఆయన తెలిపారు. ఆర్ఎస్ఎస్ సంఘాన్ని స్థాపించిన శ్రీ క కేశవ రావ్ బలి రామ్ హగ్డేవార్ వారు 17 మందితో R.S.S సంఘాన్ని స్థాపించారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో కూడా , R.S.S సంఘం విస్తరి ంప చేయగలిగారు సంఘ ప్రేరణతో నేడు భారతదేశన్ని పరిపాలిస్తున్న పాలకులు కూడా సంఘ ప్రేరణ పొందినవారే. దేశభక్తులుగా పరిపాలన నిర్వహిస్తున్నారు. సంఘం యొక్క ఐదు సిద్ధాంతాలు ఉన్నాయి 1. సామాజిక సమ రసత, 2. పర్యావరణ పరిరక్షణ, 3.స్వదేశీ స్వావలంబన, 4. పౌర విధులు, 5. కుటుంబ ప్రబోధన్ ఈ అయిదు కార్యక్రమా లకు ప్రజ లు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి పట్ల సనాతన ధర్మం పట్ల కృషి చేయవ లసిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో సం ఘచాలక్ కోట సత్యన్నారాయణ, మొహ మా టం శ్రీనివాస రావు, రాంపల్లి జగన్నాథ శాస్త్రి , కోట విజయ్ కుమార్, యెల్లెల రజనీ, గొల్ల పూడి శ్రీనివాస రావు, విశ్వంశెట్టి శ్రీనివాసరావు, ఆల పాటి సుధా రాణి, స్వయం సేవకలు పాల్గొన్నా రు.

## అంకాలమ్మ, పోలేరమ్మ తల్లులకు మొక్కులు చెల్లింపు





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తర్లుపాడు గ్రామ బీసీ ముదిరాజ్ కాలనీలో ఆదివారం భక్తిభావం వెల్లివిరిసింది. శ్రీ అంకాలమ్మ తల్లికి, శ్రీ పోలేరమ్మ తల్లికి భక్తులు తమ మొక్కులను అత్యంత భక్తిశ్రద్ధలతో చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కుంకుమ బండి, బోనాల గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. ఆదివారం ఉదయం బీసీముదిరాజ్ కాలనీ వాసులు శ్రీ అంకాలమ్మ, పోలేరమ్మ తల్లులకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. తాము మొక్కుకున్న మొక్కుబడులలో భాగంగా అమ్మవార్లకు, కుంకుమబండి కట్టి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం కాలనీవాసులు బోనాల గ్రామోత్సవాన్ని వైభవంగా చేపట్టారు. మహిళలు పసుపుకుంకుమలతో అలంకరించిన బోనపు కుండలను తలపై పెట్టుకుని, మేళ తాళాలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా బయలుదేరారు. ఈ గ్రామోత్సవం కాలనీ వీధుల గుండా సాగుతూ, ఆలయానికి చేరుకుంది. అక్కడ అమ్మవార్లకు బోనాలను సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంతో బీసీ ముదిరాజ్ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులందరినీ చల్లగా చూడాలని, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవార్లను వేడుకున్నట్లు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర వైఎస్ఆర్‌టియుసి కార్యదర్శిగా వెంకయ్య నియామకం



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కందులూరు గ్రామానికి చెందిన మన్నం వెంకయ్యకు రాష్ట్ర వైఎస్సార్ టియుసి కార్యదర్శిగా పదవి వరించింది. వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తనకు పదవి లభించిందని వెంకయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. తనకు పదవి రావటానికి సహకరించిన కొండేపి వైకాపా ఇంచార్జ్ ఆదిమూలపు సురేష్ కు, మండల పార్టీ అధ్యక్షుడు చింత హరిబాబుకు, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీకాలంలో వైకాపా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మన్నం వెంకయ్య తెలిపారు.



## సమయపాలన లేని మద్యం అమ్మకాలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలో సమయపాలన లేకుండా మద్యం 24 గంటలు అమ్మకాలు జరుగుతున్నాయి.మండలంలో కర్లపాలెం పంచాయతీ లో రెండు,పెదగొల్లపాలెంలో ఒకటి,నల్లమోతువారిపాలెంలో ఒకటి మొత్తం 4 మద్యం షాపులు ఉన్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మకాలు నిర్వహించాలి.సమయంతో సంబంధం లేకుండా షాపులు మూసిన సమయంలో షాపుల వెనుక వైపు అమ్మకాలు యథేచ్ఛగా అమ్మకాలు నిర్వహిస్తున్నారు.ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి .ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం షాపులు మద్యం అమ్మకాలు చేపట్టే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు



## అవమానపరచిన వారిపై చర్యలు తీసుకోవాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: చిత్తూరు జిల్లా ఎదురు కుప్పం మండలంలోని కుగ్రామంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన దుండగులను శిక్షించాలని కర్లపాలెం మండల అంబేద్కర్ సేవా సమాజం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశా రు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమాజం అధ్యక్షులు పేరలి ధనుంజయ్ రావు,మండే మోహన్ రావు,మందపాటి పరమానందకుమార్, పేరలి రాజేష్,నక్కా సంతోష్,జీవన్ జ్యోతి,చిక్కాల సాగర్,అమోస్ ,ఇస్సాకు, సలగల ధర్మేంద్ర, కుమ్మరికుంట దాస్,అనిల్,జాలాది విజయరావు,యాకసిరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ఆక్రమణలు తొలగించాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె పంచాయతీ ఆరెపాలెం గ్రామంలోని కనిగిరి ఆర్ అండ్ బి రహదారిని పలువురు స్థానికులు అక్రమించుకుని ప్రజలకు వాహనదారులకు తీవ్రఇబ్బందులు కలిగిస్తున్నారని వెంటనే అధికారులు అక్రమణలు తొలగించడానికి చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు. రహదారి అక్రమణలపై రహదారులు భవనాలశాఖ ఏఇని వివరణ కోరగా గ్రామస్థులు ఫిర్యాదుచేసినట్లు వెంటనే రెవెన్యూ అధికారులకు సర్వేచేయాలని తెలిపామని సర్వేనిర్వహించి ఇచ్చిన నివేదిక ప్రకారం ఆక్రమణలు తొలగించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబందిత అధికారులు ఆక్రమణల తొలగింపుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మండల టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ పునుగుపాటి రవికుమార్, పలువురు గ్రామస్థులు కోరారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు







ఒంగోలు, మేజర్‌న్యూస్:ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, జిల్లా పోలీసులు అనాధరైజుడ్ ఫైర్ క్రాకర్స్, పేకాట, కోడి పందాల స్థావరాలు, గంజాయి, బైక్ రేసులు, మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై విస్తృతంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ (స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్) నిర్వహించారు. ప్రత్యేక దాడుల్లో జిల్లా వ్యాప్తంగా అనధికారిక ఫైర్‌క్రాకర్స్ అమ్మకాలను గుర్తించటానికి, పలు షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. అసాంఘిక కార్యకలా పాలను అరికట్టడానికి పోలీసులు ప్రత్యేక బృందా లుగా ఏర్పడి డ్రోన్ కెమెరాలను సమర్థవంతంగా వినియోగించారు. ముఖ్యంగా కొండ ప్రాంతాలు, పొలాలలో, రహస్య ప్రాంతాలలో నడుస్తున్న పేకాట శిబిరాలను గుర్తించడంలో డ్రోన్ కెమెరాలు కీలక పాత్ర పోషించాయి.

**అనుమతిలేని ఫైర్ క్రాకర్స్, పేకాట, కోడి పందేలు, బైక్ రేసులు, గంజాయి, బహిరంగ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్న ప్రకాశం పోలీసులు**

**పేకాట స్థావరాలపై దాడులు:** జిల్లా వ్యాప్తంగా 09 ప్రదేశాలలో దాడులు నిర్వహించి, 55 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి వారి నుండి రూ.93630 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రింది పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడమైంది. ఒంగోలు తాలూకా-1, సంతనూతలపాడు-1, సింగరాయకొండ-1, జరుగుమల్లి -2, మద్రిపూడి-1, మార్కాపురం రూరల్-1,కనిగిరి-1, కోడిపందాలు ఆడుతున్న సింగరాయకొండ లో ముగ్గురు వ్యక్తుల అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1,27,800 స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం మద్యం తాగుతున్న 47 మందిపై మరియు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న (డ్రంక్ అండ్ డ్రైవ్) 12మందిపై కూడా కేసులు నమోదు చేశారు. అసాంఘిక కార్యకలాపాలు ఎవరూ నిర్వహించినా, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఏ సమాచారం తెలిసినా, ప్రజలు వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీసుల వాట్సాప్ నంబర్ 9121102266 కు మెసేజ్ ద్వారా తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీసులు హామీ ఇచ్చారు.

## ఎస్‌ఎం భాష కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, టిడిపి శ్రేణులు



పొదిలి, మేజర్‌న్యూస్: మండల టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్‌ఎం భాష కుమార్తె వివాహ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి రాష్ట్ర టిఎన్‌ఎస్‌ఎఫ్ కార్యదర్శి వరిగుంట్ల అనిల్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ రసూల్, ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, జిల్లా టీఎన్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి పప్పు గౌస్ బాషా పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు గొట్లగట్టు సర్పంచ్ వేదిక సుగుదేవ్ బోన్, కొనకనమిట్ల మండల అధ్యక్షులు మూరబోయిన బాబురావు, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, షేక్ యాసిన్ ,తానికొండ వెంకటరావు, తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,పులి వెంకటేశ్వర రెడ్డి, షేక్ జిలాని భాష, అల్లా బకాష్, టెంట్ హౌస్ రాము నాయకులు అధికారులు న్యాయవాదులు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.

## కొంపల్లి వీరభద్రరావుకు ఘన సన్మానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: హిందీ ఉపాధ్యాయులు, వయోవృద్ధుడు కొంపల్లి వీరభద్రరావును చీమకుర్తి పబ్లిక్ స్కూల్ పూర్వపు విద్యార్థులు ఆదివారం ఘనంగా సత్కరించారు. చీమకుర్తి స్కూల్లో చదివిన 2024 - 25 పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంవత్సరం చదివిన పదవ తరగతి విద్యార్థి విద్యార్థినీలు వారికి పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు తీపి గుర్తులను గుర్తుచేసుకొని పరవశించారు. ఉపాధ్యాయుడు వీరభద్ర ఉపాధ్యాయులకున్న గౌరవం సమాజంలో ఇంకెవరికి లేదని అతి ఉన్నతమైన ఉద్యోగ ఉపాధ్యాయులేనని 20 సంవత్సరాల తర్వాత వారందరిని ఒక చోట చేర్చడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాస్టారు నరసయ్య మాస్టారు చౌదరి మాస్టారు లాంటి మాలతో అలంకరించి సత్కరించారు.

# ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శత జయంతి ఉత్సవాలు



పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాలు ఆదివారం స్థానిక శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు, భారతీయత భావజాలం కలిగిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ దేశభక్తి క్రమశిక్షణ సేవాభాలకు ప్రత్యేక అని పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ విలువలను ఆచరణలో పెట్టి సమాజసేవలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ శతజయంతి వేడుకలు మన భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంచే సందర్భాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్వి విభాగ కార్యకారిణి సభ్యులు కొండ మల్లికార్జున రెడ్డి, నాగ రాజారావు,మాజీ ఫారెస్ట్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, రమణ కిషోర్, కన్నెదారి శేషయ్య, మువ్వల పార్థు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, వెన్నెల చేతన కృష్ణ, పవన్, బాల శ్రీను, సమీ శ్రీను, వెన్నెల శ్రీనివాసులు, యక్కలి శేషగిరి, సూరెడ్డి శ్రీనివాసులు, యుద్ధం మహేష్, మాగులూరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రధానం : కలెక్టర్

ఒంగోలు, కార్పొరేషన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడిన స్వచ్ఛాంధ్ర -2025లకు జిల్లా స్థాయిలో ఎంపికైన అవార్డు గ్రహీతలకు సోమవారం సాయంత్రం 4గంటలకు రిమ్స్ వైద్యశాల ప్రాంగణంలోని ఆడిటోరియంలో అవార్డులు అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజబాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన 49మంది అవార్డు గ్రహీతలకు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అవార్డుల ప్రధానం చేస్తారని పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 6వ తేది సోమవారము చీమకుర్తి పట్టణము నందు జరుగుచున్న ఆర్‌డిఎస్‌ఎస్ లైన్ మరమత్తులు దృష్ట్యా చీమకుర్తి పట్టణంలో యున్న గృహ, గృహేతర మరియు పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయము 9.00 నుండి మధ్యాహ్నం. 2.00 గంటల వరకు అంతరాయం కలుగుచున్నది కావున వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ, చీమకుర్తి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ బుక్ ప్రారంభం



పొదిలి, మేజర్‌న్యూస్ : గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి అన్న రాంబాబు ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్‌బుక్ యాప్‌ను నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వాలంటరీ విభాగం కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్యాయాలు, వేధింపులు, కక్షలు మరియు తప్పుడు కేసులకు సమాధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను ప్రారంభించారన్నారు. ఈ యాప్ ద్వారా పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్యాయాలను రికార్డ్ చేయవచ్చని పేర్కొన్నారు.ఎక్కడైనా అధికారులు లేదా ఇతర పార్టీ నేతలు వేధిస్తే వెంటనే ఫిర్యాదు నమోదు చేయవచ్చని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నగర పంచాయతీ నాయకులు సింగిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్వలి, మాజీ వార్డ్ సభ్యులు చోటా కాసిం, నాయబ్ రసూల్, వర్షం ఫిరోజ్, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు మందగిరి రమేష్ యాదవ్, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు అనుకు నిహంత్ యాదవ్, యూత్ అధ్యక్షులు బెల్లం బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల సురేష్, రావులపల్లి వెంకటేష్,షైక్ రియాజ్ భాష, గుంజ శ్రీను, చైనా, బ్రహ్మారెడ్డి, ఫయాజ్, ఇతిహాజ్, మజ్జు, కాసిం వలి, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఉడుములను సత్కరించిన వైకాపా నాయకులు

కొనకనిమిట్ల, మేజర్ న్యూస్:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా నియమితులైన కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో కలిసి వైసీపీ నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కొనకనమిట్ల ఎంపీపీ మోరబోయిన మురళి కృష్ణ, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు ఏలూరి సంజీవ రెడ్డి, జిల్లా ఆర్టిఐ విభాగం కార్యదర్శి మందలపు శ్రీనివాసులురెడ్డి (సిసికేఆర్), సురవరపు పెద్ద వెంకటరెడ్డి, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ వేమన వెంకటేశ్వరరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కోటపాటి బ్రహ్మారెడ్డి, బూదల బాబు పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ

దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి భక్తులు విశేషా అలంకరణ చేశారు. వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింపజేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారిని, దేవాలయం ప్రాంగణం అంతా



వివిధ రకాల పూలతో అలంకరింపజేశారు దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టికోట హరీష్ ప్రతి ఆదివారం శ్రీలక్ష్మీ అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరింపజేస్తుంటాడు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు తాగునీటి ఎద్దడి లేకుండా 75 వేల రూపాయలతో మంచి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశారు.



## నిశ్చితార్ధ వేడుకలో గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: చిలకలూరిపేటలో జరిగిన శుభ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని, ప్రత్తిపాటి గార్డెన్స్ నందు ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త బొగ్గవరపు అంకమ్మరావు కుమార్తె నిశ్చితార్ధ వేడుకకు



హాజరై నూతన జంటను దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుని మర్యాద పూర్వకంగా గొట్టిపాటి లక్ష్మీ కలిశారు.



## నారాయణస్వామి సన్నిధిలో పువ్వాడి వెంకటేశ్వర్లు దంపతులు

పామూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానాన్ని ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మమ్మ దంపతులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన నిర్వాహకులు వారిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సంక్షోభంలో గ్రామీణ ప్రాంతాల పాడి పరిశ్రమ

- పశువులను పోషించలేమని చేతులెత్తేస్తున్న రైతులు
- తవుడు, ఎండు గడ్డి ప్రియం





భట్టిప్రోలు, ప్రతినిధి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో రాను రాను పాడి పశువుల పెంపకం గణనీయంగా తగ్గుతుంది.గతంలో ఇంటింటికి పాడి ఉండి,ప్రతి ఇంటి పశువుల పాకలందు గేదెలు,ఆవులుతో నిండి ఉండేవి.ప్రస్తుత పరిస్థితుల్లో గేదెలు, ఆవుల నిర్వహణ తలకు మించిన భారంగా రైతులు భావిస్తున్నారు. రైతులు వ్యవసాయ పనిముట్ల (యంత్రాల)పై ఆధారపడి సేద్యాన్ని చేయడం ఎప్పుడైతే ప్రారంభించారో,పాల ఉత్పత్తులకు కేంద్ర బిందువు అయిన గేదెలు,ఆవుల సంతతి పట్ల మక్కువను పూర్తిగా తగ్గించేశారు. పూర్వపు రోజులలో మానవ జీవన విధానంలో పశువులు ఒక అంతర్భాగంగా ఉండేవి.రాను రాను మారుమూల గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రైవేట్ పాల కేంద్రాలు పెట్టడం కూడా అందుకు కారణం. కాలక్రమేణ ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు లేకపోవడం, పెరుగుతున్న నిర్వహణ వ్యయం, పశుగ్రాసం కొరత,పశువులు పట్ల వచ్చే వ్యాధులను అంచనా వేయకపోవడం, మొదలైన కారణాల వలన పాల దిగుబడి తగ్గిపోతుంది.ప్రభుత్వం అత్యాధునిక సంస్థలలో తేవడం వల్ల పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచవచ్చు అనేది కొందరి వాదన! ప్రభుత్వం రైతులకు రుణాలు అందించి, పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు రైతులు తెలుపుతున్నారు.

# ఘనంగా 'ఆర్‌ఎస్‌ఎస్' శతజయంతి ఉత్సవాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) శతజ యంతి ఉత్సవాలు అద్దంకి పట్టణంలో స్థానిక గీతామందిరంలో ఆదివారం ఘనంగా నిర్వహిం చబడ్డాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ ఎస్ విభా గ్ ప్రచారక్ సభ్యులు గౌతమ్ జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో గౌతమ్ జి మాట్లాడుతూ దేశభక్తి, సేవా భావమే ఆత్మ దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావాలకు ప్రతీక. ప్రతి యువకుడు ఆర్‌ఎస్‌ఎస్ విలువలను ఆచరణలో పెట్టి సమాజసేవలో భాగం కావాలి' దేశ ఏకత్వం, సమాజ సౌభ్రాతృత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమముఖ్యులు వూటుకూరి కృష్ణసు భాన్ మాట్లాడుతూ, 'హిందూ సమాజం ఒకటే' అన్న ఆశయంతో ఆర్‌ఎస్‌ఎస్ ఆరంభమైంది అని చెప్పారు. ఈ వేడుకల్లో ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహప్రచార ప్రముఖ్ చంద్రశేఖర్, జిల్లా సేవా ప్రముఖ్ లక్షణ్, అద్దంకి ఖండ గరికపాటి సుబ్బా రావు, చామర్తి సత్యన్నారాయణ, కొణిజేటి సాయి, విశ్వహిందూ పరిషత్ బాపట్ల జిల్లా సహ కార్యదర్శి వాసుగురుస్వామి, భాజపా నాయ కులు జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి శ్రీనివా సరావు, అద్దంకి అసెంబ్లి ఇంచార్జ్ జాగర్లమూడి యలమందరావు, అద్దంకి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు విరాట్, అద్దంకి రూరల్ అధ్య క్షులు ఈదా చిన శ్రీనివాసరెడ్డి, జువ్వి రాము యాదవ్, శింగరకొండ లక్ష్మీ దేవస్థాన డైరక్టర్ మంగమూరి సురేష్, గుర్నాధం వెంకటేశ్వర్లు, బొగ్గవరపు వెంకటేశ్వర్లు, శివసుబ్రహ్మణ్యం, తమ్మన శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: సాహితీ కౌముది ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్స వం-2025 కార్యక్రమం ఆదివారం పుట్టంరాజు కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహిం చబడింది. కార్యక్రమానికి కుందా సుబ్బారావు సభాహ్వానం పలికారు. అధ్యక్షునిగా చప్పిడి వీరయ్య వ్యవహరించారు. విశిష్ట అతిథులుగా హాజరైన ఎడ్యుకేషనల్ ఎపిఫని అధ్యక్షులు డా. టి. వెంకటరావు, బాపట్ల జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యదర్శి కరి కమలేశ్వరరావు, శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, కె.వి. పోలిరెడ్డి , ఉపాధ్యా యుల త్యాగస్ఫూర్తి, సమాజ నిర్మాణంలో వారి పాత్రపై విలువైన ప్రసంగాలు చేసి ఉపాధ్యాయులను అభినందించారు. గత పురస్కార గ్రహీతల వివరాలను కె. పాపారావు సభకు వివరిం చారు. పురస్కార గ్రహీతల పరిచయం మరియు సన్మాన కార్యక్రమాన్ని సాహితీ కౌముది అధ్యక్షులు పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి నిర్వహించారు. వందన సమర్పణను కొండకావూరి కుమార్ అందించారు.

**ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు - 2025 అందుకున్న ఉపాధ్యాయులు**

పుట్టంరాజు బుల్లెయ్య-రామలక్ష్మమ్మల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ను మోపర్తి వెంకటరావు (జెడ్ పి పి ఈ వో), వర్యం సీతారామశాస్త్రి (రిటైర్డ్ ఉపాధ్యాయులు) కు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి అందించారు. మైనంపాటి వీరరాఘవశర్మ మెమోరియల్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ను తేలప్రోలు కృష్ణయ్య (రిటైర్డ్ హెచ్‌ఎం) కు డా. టి. వెంకటరావు అందించారు. కారసాని అంజిరెడ్డి మెమోరియల్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ను మారం కోటేశ్వరరావు (రిటైర్డ్ హిందీ పండిట్)కు కె.వి. పోలిరెడ్డి అందించారు. ఉపాధ్యాయుల సేవను గౌరవిస్తూ సాహితీ కౌముది కార్యవర్గం ఈ వేడుకను అంకితభావంతో నిర్వహించడం విశేషం. ఈ కార్యక్ర మంలో డా.యు.దేవపాలన, వారణాసి రఘురామశర్మ, మలాది శ్రీనివాసరావు, నిమ్మరాజు నాగేశ్వరరావు , కూరపాటి రామకోటేశ్వరరావు, నర్రాగోపాల్, కె.వెంకటేశ్వర్లు, ఎ.సి.హెచ్. యోగయ్య, పి.అంకయ్య. కందికంటిసత్యం, .పాటిబండ్ల శ్రీమన్నారాయణ, పొన్నపల్లి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బూత్‌లో టిడిపి జెండా ఎగరాలి: బొల్లా నరసింహారావు



పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి బూత్‌లో టిడిపి జెండా ఎగిరేందుకు కార్యకర్తలు ఒక్కటై కృషి చేస్తే టిడిపి శక్తివంతం అవుతుంది. ప్రతి ఇంటికి చేరుకుని ప్రజల మనసు గెలవడమే మన ధ్యేయం అని మండల టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు అన్నారు. శనివారం రాత్రి పట్టణ మేజర్ పంచాయతీ పరిధిలోని గోపాలపురంలో కెఎస్‌ఎస్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. బూత్ స్థాయి కార్యకలాపాలు బలోపేతం, ప్రజల సమస్యలు, పార్టీ వ్యూహాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, మండల టిడిపి ఉపాధ్యక్షుడు అంచూరి వెంకటరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఉప్పలపాటి హరిబాబు, పట్టణ టిడిపి ఉపాధ్య క్షుడు ఇర్రి కోటిరెడ్డి, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నోస్సం నాగేంద్ర చారి, నీటి సంఘం అధ్యక్షుడు పాలపర్తి రమణయ్య, యూనిట్ ఇంఛార్జీ ఇర్రి శ్రీనివాసులురెడ్డి, బూత్ కమిటీ ఇంఛార్జీలు పాలపర్తి రాంబాబు, గంధం రాం బాబు, పిట్టల వెంకటేశ్వర్లు, దారా మాల్యాద్రి, కోలా రామారావు, దేవరాజుగట్టు అనిల్, దేవరా జుగట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఫిషరీస్ సొసైటీ ఎన్నికలు జరిగేనా?

- సొసైటీ ఎన్నికల కోసం పంచాయతీ కార్యాలయానికి వచ్చిన గ్రామస్తులు
- కలెక్టర్ ఉత్తర్వులు పాటించని అధికారులు
- నాటకీయ పరిణామాల మధ్య ఎన్నికలు వాయిదా




రేపల్లె, మేజర్‌న్యూస్: దళిత ఫిషరీస్ సొసైటీ ఎన్నికల్లో గ్రామ పంచాయతీ పెత్తందార్ల రాజకీయ ప్రాబల్యం పెరిగింది. దళితుల్లో విభేదాలు సృష్టించి, గ్రామ ఆర్థిక వనరులను కొల్లగొట్టేందుకు పెత్తందార్లు వ్యూహరచన చేస్తూన్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను బేఖాతర్ చేస్తూ షెడ్యూల్ ప్రకారం శనివారం జరగాల్సిన ఎన్నికలను వాయిదా వేశారు. వివరాల మేరకు మండలంలోని కారుమూరు గ్రామ దళిత కుటుంబాలు గత 50 సంవత్సరాల క్రితమే దళిత షరీస్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారు. గ్రామంలో ఉన్న మూడు చెరువులలో చేపల పెంపకం ద్వారా ఆదాయం పొందుతున్నారు. ఈ సోసైటీ నందు దళిత కుటుంబాలకు చెందిన 30 మంది సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. ప్రతి 5 సంవత్సరాలకు ఒక సారి సొసైటీ ప్రెసిడెంట్ ఎన్నికలు జరుపుకుంటూ చెరువులలో చేప పిల్లలు వేసుకొని జీవన భృతి పొందుతున్నారు. ఇందుకు గ్రామపంచాయతీకి రూ 1,20,000 రూపాయలు పన్నులు చెల్లిస్తున్నారు. అయితే ఫిషర్ మెన్ సొసైటీ సభ్యులు 30 మంది రెండు గ్రూపులుగా విడిపోయారు. అందులో 17 మంది ఉన్న వర్గం ఎన్నికలకు ముందే టీడీపి తీర్థం పుచ్చుకున్నారు. మిగిలిన 13 మంది వైసీపీ నుండి ఎన్నికల అనంతరం టీడిపి లోనికి వచ్చారు. వైసీపీ లో ఉండి టీడీపీ లోనికి వచ్చిన వ్యక్తులు చెరువుల ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందవచ్చుననే దురాశతో తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న వారిని సొసైటీ అధ్యక్షునిగా ఎన్నుకోవాలని ప్రయత్నిస్తూ ఎన్నికలు జరుగకుండా వాయిదా వేయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీరికి అనుకూలంగా ఫిషరీస్ డిపార్టుమెంటు అధికారులు వ్యవహరిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను బేఖాతర్ చేస్తూ సొసైటీ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఎన్నికలు వాయిదా వేశారు. గ్రామ సచివాలయం సిబ్బంది కూడా నాయకుల కన్నుసన్నల్లో వ్యవహరిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లిన ప్రతి ఒక్కరిని ఫోటోలు వీడియోలు తీసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అనేక నాటకీయ పరిణామాల మధ్య ఎన్నికల ప్రక్రియను అధికారులు వాయిదా వేసి నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు దళిత ఫిషరీస్ సొసైటీ ఎన్నికలు ఎందుకు వాయిదా వేశారో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## వృథాగా పోతున్న తాగునీరు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎన్.ఎ.పి మంచినీటి పైపులైనుకు లీకులు ఏర్పడి త్రాగునీరు వృథాగా పోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు. బసవాపురం వెళ్లే రోడ్డులో గత 15 రోజుల నుండి పైప్ లైన్‌కు లీకులు ఏర్పడి త్రాగునీరు వృథాగా పోతుంది. అధికారులు పైప్ లైన్‌కు మరమ్మతులు చేయకపోవడంతో మంచినీరు బసావ పురం రోడ్లోకి ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని ప్రజలు అంటున్నారు. వృథాగా పోతున్న నీరు బసాపురం వెళ్లే రోడ్లోకి ప్రవహిస్తుండటంతో వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మంచి నీటి పైప్ లైన్‌లోకి మురుగునీరు వెళ్లే ప్రమాదం ఉందని ఆ విధంగా జరిగితే ప్రజలు అనారోగ్య సమస్యలు గురవుతారని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎన్‌ఏపీ వాటర్ పైప్ లైన్‌కు మరమత్తులు నిర్వహించాలని ప్రజల కోరుతున్నారు.

## ఎరువులకోసం ఎదురుచూపులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషిచేసి అన్నదాతలకు అండగా నిలుస్తున్నట్లు డిఏపి, యూరియా తదితర ఎరువుల కొరత లేకుండా రైతులకు అందిస్తామని తెలిపినా క్షేత్రస్థాయిలో అధికారుల వైఖరి కారణంగా ఎరువులకోసం రైతుల ఎదురు చూడ వలసి రావడం మండలంలోని పెదగోగులపల్లె రైతులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. పెదగోగులపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మండల టిడిపి నాయకులు పునుగుపాటి రవికుమార్, పలువురు రైతులు గత పదిరోజులుగా ఎరువులకోసం అధికారులను సంప్రదించినా ఎరువులు వస్తున్నాయి అని తెలపడమే గాని ఎరువులు అందించలేదని ప్రస్తుతం వ్యవసాయ పంటలకు ఎరువులు అవసరమైనం దున కనిగిరి, పామూరు తదితర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉన్నట్లు రైతు లపై ఆర్థికభారం పడుతున్నట్లు అన్నారు. ఇదేవిష యంపై కనిగిరి ఏడిఏ, మండల ఏఓలను సంప్రదించగా ఎరువుల కొరత గురించి తమదృష్టికి వచ్చినట్లు రవాణా కారణంగా కొంత ఆలస్యం అయినట్లు సోమవారం సాయంత్రానికి ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచుతామని అన్నారు.

## పిసిఆర్ పిఓఏ యాక్ట్ డివిఎంసి సభ్యునిగా వేము భగవాన్‌దాస్




చీరాల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉండే (పిసిఆర్) పౌర హక్కుల సంరక్షణ చట్టం, (పిఓఏ) ఎస్సీ ఎస్టీ అత్యాచార నివారణ చట్టం కమిటీకి బాపట్ల జిల్లా విజిలెన్స్ మరియు మోనిటరింగ్ కమిటీ సభ్యునిగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో- ఆర్డినేటర్ వి భగవాన్ దాస్ ఎంపిక అయినట్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమిటీ సభ్యులుగా ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు అని అదేవిధంగా మొదటి సమావేశాన్ని కూడా నిర్వహించారని తెలిపారు. తనను కమిటీ సభ్యునిగా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ద్వారా ఇప్పటికే జిల్లాలో అణగారిన వర్గాల హక్కులు పరిరక్షణ, అభివృద్ధి కొరకు పనిచేయడం జరుగుతుందని. ఈ కమిటీ సభ్యునిగా ఉండడం ద్వారా మరింత మెరుగైన సేవలు అంకితభావంతో చేయడానికి అవకాశం లభించిందని తెలిపారు.




## రియల్ ఎస్టేట్ వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పాండురంగపురం బీచ్ ఒడ్డున అమరావతి వెంచర్, సంచరీ బై ద బీచ్, వెంచర్ బ్రోచర్ ను ఆదివారం వేదంత డెవలపర్స్, అమరావతి వెంచర్ పోస్టర్ ను పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆవిష్కరించారు. బీచ్ ఒడ్డున విశాలమైన 15 ఎకరాలలో గ్రేటర్ కమ్యూనిటీ విల్లాస్, ఓపెన్ ప్లాట్లను ప్రారంభించేందుకు చీరాలకు చెందిన అమరావతి వెంచర్, వారు నూతన ఫ్లాట్ లను ప్రారంభించారు. మొత్తం 15 ఎకరాలలో 200 గజాలు, ఫ్లాటు మొత్తం 179, ఫ్లాట్లు, అలాగే మెయిన్ రోడ్ 60 అడుగులు రోడ్డు, వెంచర్‌లో 50 అడుగుల సిసి రోడ్డు, 30 అడుగుల తారు రోడ్డును ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. 15 ఎకరాలు చుట్టూ పది అడుగుల స్ట్రాంగ్‌గా గోడ ఏర్పాటు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కరెంటు, 24 గం విద్యుత్, పార్క్ బీచ్ వే కనబడేటట్లు ఫ్లాట్లు నిర్మిస్తారని వేదాంత వెంచర్ తెలిపారు. 200 గజాల ఫ్లాట్ సరసమైన ధరలకే బుకింగ్ చేసుకోవాలని వెంచర్ నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా చింతలచెరువు జన్మదిన వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైసీపి నాయకులు ఘనంగా నిర్వహించారు .చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి కార్యాలయంలో కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కనిగిరి వృద్ధాశ్రమం, ప్రభుత్వ వైద్యశాలలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫ్ఫార్, మెడికల్ కౌన్సిల్ మాజీ మెంబర్ పెరుగు మురళి కృష్ణా యాదవ్, తురకపల్లి సర్పంచ్ మారంరెడ్డి రవీంద్ర రెడ్డి, హెచ్‌ఎమ్‌పాడు మండల వైసీపీ నాయకులు, యేరువారిపల్లి మాజీ ఎంపీటీసీ వైసీపీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, మాజీ అంజుమాన్ కమిటీ ప్రెసిడెంట్ అబ్దుల్ లతీఫ్, కేతు రమేష్ రెడ్డి, పుట్లూరి రవీంద్ర రెడ్డి, వెంకటరెడ్డి, కన్నా, వెంకట్రావు,పల్నాటి భాస్కర్ రెడ్డి, కె.సుబ్బారెడ్డి ,రంధీర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, మురళి యాదవ్, బద్దల వేణుగోపాల్,కరీముల్లా, ఖాసీం,అచ్చాల శ్రీవాసరెడ్డి, ఫణింద్ర, అంజి, అమర్నాథ్ రెడ్డి (నాని), నిరీక్షన్, అనిల్, సునీల్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



## పేకాట ఆడుతున్న 14 మంది అరెస్ట్

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ,కనిగిరి డిఎస్పి పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, ఆదేశాల మేరకు ఎడవల్లి గ్రామంలో చర్చి వద్ద పేకాట ఆడుతున్న 14 మంది వ్యక్తులను కనిగిరి ఎస్సై టి.శ్రీరామ్ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద నుండి 11,470 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని వారిని కనిగిరి కోర్టులో హాజరు పెడుతున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో పేకాట ఆడినా, కోడి పందాలు వేసినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఆధార్ ఎనేబుల్ట్ పేమెంట్ సిస్టం కొత్త స్కామ్

- సైబర్ మోసగాళ్ల వలలో పడవద్దు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆధార్ ఎనేబుల్ట్ పేమెంట్ సిస్టం తరహాలో సైబర్ నేరస్తులు కొత్త తరహాలో ప్రజలు మోసం చేస్తున్నారని ఎస్సై మహేష్ అన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజ్ ఆదేశాల మేరకు సైబర్ నేరగాళ్ళ వలలో పడకుండా ప్రజలకు పోలీసుల తరఫున అవగాహన కల్పిస్తున్నామన్నారు. బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నాం మీ ఆధార్ కార్డుకి మీ మొబైల్ నెంబర్ లింక్ కాలేదు అని సైబర్ నేరస్తులు నీ మొబైల్ ఫోన్‌కి ఓటీపీ పంపిస్తున్నామని చెప్పి మీ బ్యాంకు ఖాతా నుంచి నగదును దొంగ తనం ఈ తరహాలో కూడా చేస్తారని తెలియజేశారు. ప్రజలు ప్రత్యేకంగా యువత సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలుజాగ్రత్తలు వహించాలని దోర్నాల ఎస్సై వి.మహేష్ . తెలిపారు. ప్రత్యేకంగా యువత చెడు వ్యసనా లకు బానిస కాకుండా జాగ్రత్తగా ఎవరైనా ఇప్పటికై సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి వారికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# కీలక పోస్టులన్నీ ఖాళీ?!

**మొదటి పేజీ తరువాయి** కట్టడాలు జరిగేలా చూడటం చేయాలి. అయితే విభాగంలోని ఉద్యోగులకు ఉన్న బలహీనతలు కారణంగా నగరంలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే విమర్శలున్నాయి. పట్టణ అభివృద్ధికి సరైన ప్రణాళికలు రూపొందించడంలోనూ, వాటిని అమలు చేయడంలోనూ ఈ విభాగం పటిష్టంగా ఉండాలి. కానీ ఈ విభాగం బలహీనంగా ఉండటంతో టౌన్ డవలప్‌మెంట్‌కు సరైన సూచనలు, సలహాలు లభించడం లేదని, ఎవరైనా నేతలు అభివృద్ధికి సంబంధించి ఏవైనా సూచనలు చేసినా వాటిని అమలు చేసే వారు లేరని కార్పొరేటర్లే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. పట్టణ ప్రణాళికా విభాగాన్ని పటిష్టం చేయాలని కోరుతున్నారు.

ఇక శానిటేషన్ విభాగంలో రెగ్యులర్ శానిటరి ఇన్‌స్పెక్టర్లు అయిదుగురు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్కరే ఉన్నారు. మిగిలిన నాలుగు పోస్టుల్లో ఇంచార్జిలను పెట్టి పనులు చేయిస్తున్నారు. సుమారు 700 మంది వరకు పారిశుధ్య పనులు చేసే కార్మికులున్నారు. వారిలో ఎంతమంది పని చేస్తున్నారు... ఎవరు పనికి వస్తున్నారు.. ఎవరు రావడం లేదు అనే విషయాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత శానిటరి ఇన్‌స్పెక్టర్లుదే. పారిశుధ్య పనులు సక్రమంగా జరగాలన్నా, వారి చేత సక్రమంగా పని చేయించాలన్నా రెగ్యులర్ శానిటరి ఇన్‌స్పెక్టర్లు ఉండాలి. ఇక్కడ ఇంచార్జిలు ఉండటంలో పారిశుధ్య డివిజన్‌లలో సరైన పర్యవేక్షణ లేదనే విమర్శలు ఉన్నాయి.

ఇక రెవెన్యూ విభాగంలోనూ కీలకైన ఆర్‌ఓ పోస్టు నుంచి ఆర్‌ఐ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐదు రెగ్యులర్ ఆర్‌ఐ పోస్టులు ఉంటే అందులో నలుగురు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ ఉన్న వారికి ఆపోస్టులు వర్క్ అడ్జస్ట్ మీద అప్పగించారు. ఒక పోస్టు అస్సలు ఏ భర్తీ లేక ఖాళీగానే ఉంది. రెగ్యులర్ ఆర్‌ఓ, ఆర్‌ఐ పోస్టుల భర్తీ లేక పోవడంతో ఈసెక్షన్‌లో గుమస్తాలు, జూనియర్ అసిస్టెంట్లు చెప్పిందే వేదంగా పని జరుగుతుందని కార్పొరేషన్ వర్గాలు గుప్పుమంటున్నాయి. ఆర్‌ఐ పోస్టుకు అర్హులైన ఇద్దరు ఉద్యోగులు కార్పొరేషన్‌లో ఉన్నప్పటికి వారిని కాదని ఆ సెక్షన్‌లోని పోస్టులన్నీ అనర్హులకు ఇంచార్జిలుగా బాధ్యతలు ఇచ్చారని కార్పొరేషన్ వర్గాల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.

ఎస్టాబ్లేష్‌మెంట్‌లోనూ కీలకమైన కార్యాలయం మేనేజర్ పోస్టు ఎప్పటి నుంచో ఖాళీగా ఉంది. ఈపోస్టులో యుడిఆర్‌ఐ ఇంచార్జి మేనేజర్‌గా చాలా రోజులుగా కొనసాగుతున్నారు. పరిపాలనా విభాగంలో గుమస్తా నుంచి ఉద్యోగుల వరకు చాలా పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. అకౌంట్స్ సెక్షన్‌లోనూ కీలకమైన పోస్టులు ఎప్పటి నుంచో ఖాళీగానే ఉండటంతో ఆసెక్షన్‌లో పనులు వేగంగా జరగడం లేదని కాంట్రాక్టర్లు వాపోతున్నారు.

### ప్రభుత్వం పట్టించుకోవాలి

కార్పొరేషన్‌లో ఉద్యోగుల పోస్టుల భర్తీ అనేది రాష్ట్ర ప్రభుత్వం మీద ఆధారపడి ఉంది. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలంటే కార్పొరేషన్ టు కార్పొరేషన్ ఉద్యోగుల బదిలీలు జరగాలి. ఈ బదిలీల విషయం సుమారు గత రెండు దశాబ్ధాలకు పైగా పెండింగ్‌లో ఉంది. కార్పొరేషన్‌లో ఉద్యోగుల బదిలీలు, పదోన్నతుల మీద ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు. పర్యావసానంగా కొత్త ఉద్యోగులు ఎవరూ బదిలీ మీద ఒంగోలు కార్పొరేషన్‌కు రావడం లేదు. ఇక్కడ పనా చేసే వారు ఎక్కడికి పోవడం లేదు. అప్పుడప్పుడు ఇంజనీర్ల బదిలీలు జరిగుతున్నాయి. మిగతా పోస్టులన్నీ ఖాళీగానే ఉంటున్నాయి. ఖాళీ పోస్టులలో ఉన్న సిబ్బందినే వర్క్ అడ్జస్టమెంట్ కింద నియమించి కమిషనర్‌లు పాలన సాగిస్తున్నారు. పర్యావసానంగా ఏ ఉద్యోగి చేయాల్సిన పని ఆ ఉద్యోగి ఇక్కడ చేయడం లేదు. ఇంకోవైపు కీలకైన కుర్చీలలో కూడా అర్హత లేని ఉద్యోగులు కూర్చొని పాలన చేసే పరిస్థితి నెలకొంది. ఈ పరిణామాలు నగర అభివృద్ధి మీద, కార్పొరేషన్ పరిపాలన మీద ప్రభావం చూపుతున్నాయి. ప్రభుత్వం స్పందించి ఖాళీ పోస్టుల భర్తీ కోసం కార్పొరేషన్ టు కార్పొరేషన్ ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాయి.

# వైకాపా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఉడుములను సత్కరించిన వైకాపా నాయకులు




కొనకనిమిట్ల, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా నియమితులైన కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో కలిసి వైసీపీ నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కొనకనమిట్ల ఎంపీపీ మోరబోయిన మురళి కృష్ణ, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు ఏలూరి సంజీవ రెడ్డి, జిల్లా ఆర్టిఐ విభాగం కార్యదర్శి మందలపు శ్రీనివాసులు రెడ్డి ( సిసీకేఆర్), సురవరపు పెద్ద వెంకటరెడ్డి, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ వేమన వెంకటేశ్వర రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కోటపాటి బ్రహ్మారెడ్డి, బూదల బాబు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన




చీమకుర్తి, మేజర్‌న్యూస్: అణగారిన కులాల ఐక్యవేదిక, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో జెఏసి అధ్యక్షులు బండ్ల కొండలరావు అధ్యక్షతన ఇటీవల ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం దేవళంపేట గ్రామంలో.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి దుండగులు దహనం చేసిన ఘటనకు నిరసనగా.. చీమకుర్తి పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ప్రజా సంఘాలు నల్ల రెబ్బలతో నిరసన వ్యక్తం చేశారు. దుండగులు వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రజాకళ మండలి జంగాల కోటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు టీ.ఆనంద్, జెఏసి వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు, కెవెన్‌పిఎస్.రాంబాబు, ప్రజా కవి పిన్నిక శ్రీనివాసరావు, సిపిఎం కార్యదర్శి ఆంజనేయులు, కెపిఎస్ రామారావు, చింతలపాలెం యలమందు బాబు, సోమా శేషాద్రి,బక్క రాజు, బుట్టి సాల్మన్, దేవరకొండ దుర్గారావు,పాలపర్తి శ్రీకాంత్, ఆర్డీఎఫ్ శంకర్, బుట్టి ప్రసాద్, ఏకలవ్య యూత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సమ్మెకు ఎడ్జ్ కటింగ్ యూనియన్ మద్దతు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులను అనుసరిస్తూ గ్రానైట్ రాయల్టీని పెంచి వసులును ప్రైవేటు సంస్థ ఏఎం ఆర్ కు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ గ్రానైట్ పాలిషింగ్ కటింగ్ ఫ్యాక్టరీల యజమానులు చేస్తున్న సమ్మెకు ఎడ్జ్ కటింగ్ యూనియన్ మద్దతు తెలుపుతూ వారి అడుగుజాడలలో నడుస్తామని ఎడ్జ్ కటింగ్ యూనియన్ ప్రెసిడెంట్ బూర్సు వెంకట కొండయ్య, వైస్ ప్రెసిడెంట్ ఐనీడి బుల్లియ్య, చంద్ర, శివలు ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. గ్రానైట్ పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయి ఫ్యాక్టరీలు మూతపడే స్థాయిలో ఉన్నప్పుడు ప్రభుత్వ నిర్ణయాలు పరిశ్రమ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఈక్రమంలో ఎడ్జ్ కటింగ్ అనేటు వంటి ఒక చిన్న కుటీర పరిశ్రమను నడుపుతున్నాము. దీని మీద ఆధారపడి సుమారు ఒక వెయ్యి నుండి 2000మంది వరకు బ్రతుకుతున్నాము. ప్రభుత్వంతగిన చర్యలు తీసుకోకపోతే మా జీవితాలు రోడ్డున పడతాయని వారు తెలియజేశారు. కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పెంచిన రాయల్టీని తగ్గించాలని వసూలను ప్రైవేట్ సంస్థకు కేటాయించడాన్ని రద్దు చేయాలని గ్రానైట్ పరిశ్రమలను సంక్షోభం నుండి బయట పడేలా రాయితీలు ఇవ్వాలని కార్మికుల ఉపాధి దెబ్బ తినకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ధ్యానం మనసుకేనా?

ధ్యానం పూర్తిగా ఆత్మగతమైన దీ, ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించినదేననే ఎక్కువమంది వ్యాఖ్యానిస్తూ ఉంటారు. అదీ నిజమే అయినా వాటితో పాటు అది శరీరగతమైన బాధల నుంచి ఉపశమనం పొందేలా చేస్తుంది. అయితే, అనునిత్యం శారీరక, మానసిక సంఘర్షణలకు నిలయంగా ఉండే క్రమంలో నిద్రలేమి సమస్యలు, మానసిక కుంగుబాటు (డిప్రెషన్) వంటి సమస్యలు వేధిస్తాయి. అయితే ధ్యానం వాటి నుంచి బయటపడేలా చేస్తుంది. కళ్లు మూసుకుని, పూర్తిగా శ్వాస మీద ధ్యాస నిలిపే ధ్యానంలో మనిషి అంతర్గత శక్తులన్నీ లోలోపలే ఉండిపోతాయి. ఇవి మానసిక ఆందోళనల నుంచి విముక్తి కలిగించడంతో పాటు, శారీరక రుగ్మతలను ఒంటినొప్పులను కూడా తగ్గిస్తాయి. వృత్తిపరమైన ఒత్తిడి వల్ల మనసులో ఏర్పడే అలజడి కొన్నిసార్లు నిద్రలేమి సమస్యలకు దారి తీస్తుంది. ఆ ఒత్తిడి తాలూకు ప్రతికూల అంశాలను సమూలంగా తొలగించే శక్తి ధ్యానానికి సంపూర్తిగా ఉంది. అందువల్ల రోజూ క్రమం తప్పకుండా ధ్యానం చేస్తే, ఈ సమస్యలన్నీ దూర దూరంగా వెళ్లిపోతాయి.

మానసిక కుంగుబాటు లేదా డిప్రెషన్ వల్ల ఏమవుతుంది? శరీరంలోని జీవక్రియలన్నీ నిదానిస్తాయి. కుంటుపడతాయి. ఇవి వృత్తిపరమైన నిర్లిప్తతకూ, అసమర్థతకూ దారి తీస్తాయి. ఇలాంటి వారికి ధ్యానం ఒక దివ్య ఔషధం. మనోబలాన్ని అద్భుతంగా ఉత్తేజితం చేసే ధ్యానం వల్ల కానీ ఖర్చులేకుండా, డిప్రెషన్ నుంచి బయటపడే ఒక నిండు అవకాశం లభిస్తుంది.

**నడుము నాజూకుగా..**

నడుము సన్నబడేలా చేసే వ్యాయామాలున్నాయి. ఈ 4 ఎక్సర్‌సైజెస్‌ను అనుసరిస్తే నాజూకైన నడుము దక్కుతుంది..

1. నిటారుగా నిలబడి రెండు కిలోల వెయిట్స్ చేతుల్లోకి తీసుకుని కుడి, ఎడమ వైపుకి శరీరాన్ని వంచాలి. ఇలా రెండు వైపులా 20 సార్లు చేయాలి.



2. వెల్లకిలా పడుకుని కాళ్లను వంచి పైకి లేపాలి. పొట్టను లోపలికి పీల్చి చేతులు రెండు గాల్లోకి లేపి 20 అంకెలు లెక్కపెట్టి రిలాక్స్ అవ్వాలి.
3. ముందు చెప్పిన భంగిమలోనే ఉండి కాళ్లను, చేతుల్ని మడిచి బొమ్మలో చూపించినట్లు కుడి మోచేయి, ఎడమ మోకాలిని తాకేలా వంగాలి. ఇలా రెండోవైపు కూడా చేయాలి.
4. ట్విస్టర్ మీద నిలబడి సాధ్యమైనంత మేరకు శరీరాన్ని అటూ, ఇటూ తిప్పాలి. ఇలా తిప్పేటప్పుడు శరీర కిందిభాగం మాత్రమే కదిలేలా చూసుకోవాలి. ఇలా 50 రిపిటీషన్స్ చేయాలి.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి తదుపరి శ్రీనారాయణస్వామి మూలవిరాట్టు, ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, దేవస్థానం ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధానఅర్చకులు యం.ప్రసాదుశర్మ విశేషపూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి కర్పూరహారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన పూజాకార్యక్రమంలో మండల పిఎసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి కుటుంబసభ్యులు, మండల టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం అధ్వర్యంలో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓ నరసింహబాబు, ధర్మకర్త చినఆదినారాయణ, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి,మునగల శివన్నారాయణ, బత్తుల పూర్ణచంద్రరావు, సిహెచ్ శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## వంద మందికి ఉచిత వైద్య పరీక్షలు

కర్లపాలెం, మేజర్ న్యూస్.ఆహార నియమాలు పాటిస్తూ యోగాసనాలు చేయడం ద్వారా బిపి షుగర్ అదుపులో ఉంటుందని ప్రముఖ వైద్యులు చల్లా రామ్మోహన్ రావు అన్నారు.కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో పేరలి నరసయ్య,కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త, అధ్యాత్మికవేత్త మంతెన సత్యనారాయణరాజు సహకారంతో ఉచిత బిపి షుగర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రామ్మోహన్ రావు పాల్గొని 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. రోగులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు,కాటూరి బాజి,అరె వెంకటేశ్వర్లు,బుర్ల బుల్లియ్య, శ్రీనివాసరెడ్డి, జిడుగు వెంకటేశ్వర్లు, తవ్వా స్వామి,లక్ష్మీ సత్యవతి,మణి, ప్రసన్న ,లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం

మార్టూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మార్టూరు టీచర్స్ కాలనీ నాగరాజుపల్లి రోడ్డులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయురాలుకి, ఇతరులకు 70 మొక్కల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, తాళ్లూరి సాంబశివరావు, రొటీరియన్స్ కోయలముడి హనుమంతరావు, చెరుకూరి అంజిబాబు, మురకొండ ఈశ్వర ప్రసాదు, గరిమెడి శ్రీనివాసరావు, పుచ్చకాయల సుబ్బరామయ్య, వెంకటరామయ్య, నాతని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంసేవక్ సంఘ్ శత వార్షికోత్సవాలలో కృష్ణకిశోర్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవార్ 1925 విజయదశమి రోజున స్థాపించారు. భారతీయ సంప్రదా యంలో ధర్మం విజయం సాధించడం, కొత్త పనుల ప్రారంభాలను సూచించే పండుగ కావడంతో ఈ రోజును ప్రతీకాత్మకంగా ఎంచుకోవడం జరిగింది. ఈ సంవత్సరం (2025 నాటికి), ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలను పూర్తి చేసుకుంటుంది. ఈ దేశానికి చేస్తున్న సేవలకు కూడా వందేళ్లు పూర్తయ్యాయి. ఆర్ఎస్ఎస్‌కి విజయదశమి చాలా ముఖ్యమైన పండుగ. ఈ రోజున శస్త్ర పూజ (ఆయుధ పూజ), పథ్ సంచాలన్ (నియమావళి పాటించడం), ప్రమాణ స్వీకారం వంటివి నిర్వహిస్తారు. వీటితో పాటు, పూజ్య సర్ సంఘ్‌చాలక్ వార్షిక ప్రసంగం కూడా నాగ్‌పూర్‌లో జరుగుతుంది. ఈ ఉత్సవం కేవలం క్రమశిక్షణ, శౌర్యం, ఐక్యతను మాత్రమే కాకుండా సాంస్కృతికంగా మేల్కొన్న, వ్యవస్థీకృత దేశాన్ని నిర్మించాలనే ఆర్ ఎస్ ఎస్ లక్ష్యాన్ని సూచిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు పిడతల రమేష్ రెడ్డి, జై నారాయణ, దూదేకుల బాదుల్లా, కొప్పుల నరసింహులు, ఎం.పుల్లయ్య పాల్గొన్నారు.



## 7న చలో విజయవాడ కరపత్రం ఆవిష్కరణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర పిలుపుమేరకు అక్టోబర్ 7వ తేదీ చలో విజయవాడ కార్యక్రమమును విజయవంతం చేయుటకు గిద్దలూరు జోన్ పరిధిలో స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం సమావేశమై ఫ్యాప్టో కరపత్రము ఆవిష్కరించారు. ఈ సమావేశము నందు గిద్దలూరు జోన్ చైర్మన్ టి.సుబ్బరాయుడు, కో చైర్మన్ ఎల్లా శ్రీనివాసులు, కో చైర్మన్ యగ్గోని వెంకటేశ్వర్లు, ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు టి.పాండు రంగస్వామి కార్యదర్శి జి.పాండు గిద్దలూరు ఏపిటిఎఫ్ నాయకుడు బి.దేవసహాయం, మండలంలోని ఏపీటీఎఫ్, యుటిఎఫ్, ఏపీటీఎఫ్ 1938 సంఘాల అధ్యక్ష ప్రధాన, కార్యకర్తలు పాల్గొన్నారు. 7న విజయవాడలో ధర్నా చౌక్ వద్ద జరుగు ధర్నాకు ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై ఉపాధ్యాయ, ఉద్యోగస్తులకు రావలసిన పెండింగ్ ఐదు డిఏలను, 11వ పిఆర్సి అరియర్స్, 12వ పిఆర్సి కమిటీని ఏర్పాటు చేయుట, సరెండర్ లీవ్ బకాయిలను, ఏపీజిఎల్ఐ, పిఎఫ్ క్లోజర్స్, లోనులను సాధించుటకు, సిపిఎస్ రద్దు, ఏకీకృత సర్వీసు రూల్స్ వర్తింపు మొదలైన డిమాండ్ల సాధనకి ధర్నా కార్యక్రమంలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు పాల్గొనుటకు కృషి చేయాలన్నారు.



## శిద్దా సుధీర్ సంతాపం

దర్శి, మేజర్‌న్యూస్: తాళ్లూరు మండలంలోని వెలుగు వారి పాలెం గ్రామానికి చెందిన మాజీ టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు, టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి శాగం కొండారెడ్డి ఆరోగ్య సమస్యలతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు శిద్దా సుదీర్ కుమార్ వెలుగువారి పాలెం వెళ్లి కొండారెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## డంపింగ్ యార్డులో చెత్తా చెదారాన్ని తరలించాలి





రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మోంట్‌ఫోర్ట్ స్కూల్ దగ్గర ఉన్న డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన చెత్తను వేరే కాళీ స్థలాలకు తరలించాలని టిడిపి సీనియర్ నేత అనగాని శివప్రసాద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక అమౌంట్ ఫోర్ట్ హై స్కూల్ ప్రక్కనే ఉన్న డంపింగ్ యార్డును మున్సిపల్ అధికారులతో పరిశీలించారు. వందలాది మంది విద్యార్థులు ఈ పాఠశాలలో అభ్యసిస్తున్నారని డంపింగ్ యార్డ్ మీదుగా విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారని కాలుష్య కోరలలో చిక్కుకోకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో ఉన్నప్పుడే ఆరోగ్యంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని మున్సిపల్ అధికారులను కోరారు. డంపింగ్ యార్డ్ చుట్టు ప్రక్కల మొక్కలు నాటి కాలుష్యాన్ని అరికట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు అధికారులు, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ప్రశ్నించేతత్వం అలవార్చుకోవాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు ప్రశ్నించే తత్వం ధైర్యం కలిగి పట్టుదలతో చదువుకొని ప్రతి ఒక్కరు వారి లక్ష్యాలను చేరుకోవాలని బాపట్ల జిల్లా ఎన్విరాన్మెంటల్ కన్వీనర్ మన్నం త్రిమూర్తులు కోరారు. జన విజ్ఞాన వేదిక అభ్యుదయ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాల శంకరపురం నందు ఆదివారం వివిధ తరగతుల ఇంగ్లీష్, తెలుగు మీడియం విద్యార్థిని విద్యార్థులకు గురజాడ అప్పారావు, గుర్రం జాషువా మహాత్మగాంధీ మీద వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖనం పోటీలు పెట్టి విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జన్మదిన వేదిక బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాయులు తంగ శ్రీనివాసరావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఏర్పాటు చేసే స్టడీ సర్కిల్స్‌లలో విద్యార్థిని విద్యార్థులు విద్యలో, సామాజికపరమైన క్లోసింగ్ చైతన్యవంతమై గొప్ప వ్యక్తులుగా ఎదగాలని శ్రీనివాసరావు అన్నారు. జన విజ్ఞాన వేదిక బాపట్ల జిల్లా ఎన్విరాన్మెంటల్ కన్వీనర్ మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ బాలబాలికలు బాల్యం నుండే మంచి అలవాట్లు నేర్చుకోవాలన్నారు. గంగినేని అనుదీప్ బాల బాలికలకు ప్రైసెస్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ స్టడీ సర్కిల్బాధ్యులు గాలి వెంకటేశ్వర్లుఎర్రయ్య ప్రజానాట్యమండలి సభ్యులు బొమ్మతోటి రాజా రమేష్, ఉపాధ్యాయులు అద్దంకి లేవీ ప్రసాద్, గంగినేనిఅలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డి మృతి టిడిపికి తీరనిలోటు



దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి సీనియర్ నాయకులు శాగం కొండారెడ్డి మృతి టిడిపికి తీరని లోటని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలి త్ సాగర్ మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. తాళ్లూరు మండలటిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి శాగం కొండారెడ్డి ఈ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తాళ్లూరు మండలం, వెలుగు వారి పాలెం లోని వారి స్వగ్రామానికి వెళ్లి శాగం కొండారెడ్డి పార్థవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ లలిత్‌తో పాటు టిడిపి నాయకులు, ఒంగోలు హర్షిని విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, దర్శి మున్సిల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, తాళ్లూ రు మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాటక కళాపరిషత్ డైరెక్టర్ బి.ఓబుల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సోమే పల్లి శ్రీను, ఎన్.శివ కోటేశ్వరరావు, పిన్నిక రమేష్, ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యకర్త కార్యదర్శులు మానం రమేష్ బాబు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, సంగా తిరుపతిరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, షేక్ బడే, కోటిరెడ్డి, సురారెడ్డి, క్లస్టర్ వెంకట్రావు, కొర్రపాటివారిపాలెం గ్రామ సర్పంచ్ కొర్రపాటి శ్రీదేవి - రామయ్య, నియోజకవర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సముద్రంలో కొట్టుకుపోతున్న వ్యక్తులను కాపాడిన పోలీసులు, గజ ఈతగాళ్లు



## అభినందించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

సూర్యప్రతినిధి, బాపట్ల: బాపట్ల జిల్లాలో సూర్యలంక సముద్ర తీరంలో యాత్రికుల రక్షణ కొరకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ఎస్పీ ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు సూర్యలంక సముద్రతీరంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లాకు చెందిన 45 సంవత్సరాల వయస్సు గల బొద్దు శ్రీను, నల్గొండ జిల్లాకు చెందిన 18 సంవత్సరాల వయస్సు గల కొట్టుల విగ్నేష్‌లు తమ స్నేహితులు కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్రకు సూర్యలంక సముద్రతీరానికి వచ్చి ఆహ్లాదకరంగా సముద్రంలో మునుగుతున్న సమయంలో ఒక్కసారిగా వచ్చిన అలలు తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోతుండగా అక్కడే విధులలో ఉన్న అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజఈతగాళ్లు, మెరైన్ పోలీసులు వేగవంతంగా స్పందించి తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి వెళ్లి యాత్రికుల ప్రాణాలను కాపాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్‌లకు ఇతర జిల్లాల నుండి రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో యాత్రికులు వస్తుంటారన్నారు. వారాంతా లలో, సెలవు దినాలలో యాత్రికులు సముద్ర తీరాలలో ఆహ్లాదకరంగా గడపడానికి ఎక్కువ సంఖ్యలో వస్తుంటారన్నారు. దానికి అనుగుణంగా జిల్లా పోలీస్‌లు, మెరైన్ పోలీసులతో సముద్ర తీరం వెంబడి యాత్రికుల రక్షణ కోసం పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా యాత్రికులను కాపాడేందుకు సముద్రంలోకి వెళ్లి వారిని రక్షించి ఒడ్డుకు చేర్చి ప్రధమ చికిత్స అందించి సురక్షితంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన సూర్యలంక అవుట్ పోస్టులో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్లలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# డాక్టరేట్ గ్రహీత అశోక్‌కు దళిత నేతలు సత్కారం




చీరాల, మేజర్‌న్యూస్: పేద బడుగు, బలహీన వర్గాల నిమ్మజాతులు మీద అధ్యయనం చేసి డాక్టరేట్ అందుకున్న డాక్టర్ అశోక్ చీరాలకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర దళిత మహాసభ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు, రాష్ట్ర దళిత మహాసభ అధ్యక్షులు మాచవరం జూలియన్ కలసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో రాగాడి దిలీప్, పులిపాటి బాబురావు, వినోద్, కానిస్టేబుల్ సురేష్, లాయర్ విజయ్ బాబు, 32వ వార్డు యువ నాయకుడు పోతురాజు, చీరాల నియోజకవర్గం పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు దేవ సహాయం, వసంతరావు వేస్టేజ్ ఫుడ్స్ డైరెక్టర్ దివిస్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# జీఎస్టీపై మహిళలకు అవగాహన



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని భీమవారిపాలెంలో మహిళలకు జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు ఆదేశాలమేరకు, పేద, మధ్యతరగతి, వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రతి కుటుంబానికి 15 వేల రూపాయలు వరకు ఆదా అవుతుందని జనసేన పార్టీ నాయకులు కారుమూరి అంజనేష్ మహిళలకు అవగాహన కల్పించారు. ఆర్పీ పాతకోట శ్రీదేవి, జనసేనపార్టీ నాయకులు కారుమూరి అంజనేష్ పాల్గొన్నారు.

# పందిళ్ళ వారి వివాహంలో దారపనేని చంద్రశేఖర్



పామూరు, మేజర్‌న్యూస్: పందిళ్ళ వారి వివాహంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఇస్కపల్లి గ్రామానికి చెందిన పందిళ్ళ తిరుపతయ్య, వెంకటసుబ్బమ్మ దంపతుల కుమారుడు వెంకుసా గండిపాలెం గ్రామానికి చెందిన పెన్నా సుబ్బారావు, సుబ్బలక్ష్మి దంపతుల కుమార్తె నవ్య ల వివాహ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ పందిళ్ళ కుటుంబం పట్ల నాకు ఉన్న ఆప్యత, స్నేహబంధం ఎంతో గాఢం అన్నారు. వెంకుసా - నవ్యలు సుఖశాంతులతో శుభజీవితం గడపాలని కుటుంబానికి శ్రేయస్సు కలగాలని కోరుకుంటున్నానని హృదయపూర్వకంగా ఆశీర్వచనాలు అందించారు. వివాహ వేడుకలో బొద్దు వెంకటేశ్వరరావు, బొద్దు సుధాకర్, బొద్దు పెద్దదానమయ్య, బొద్దు చిన్నదానమయ్య, బొద్దు రవి, చెనికల మాధవరావు, బొద్దు రవి, నాగం నాగరాజు, బొద్దు తిరుపతిరావు, పసల రమణయ్య, మంచాల బాలు, అంజిబాబు తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులతో ప్రభుత్వం చర్చలు జరపాలి

## సిఐటీయు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు



చీమకుర్తి, మేజరన్యూస్: గ్రానైట్ పాలిషింగ్ & కటింగ్ ఫ్యాక్టరీ యజమానులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమ్మె విరమింప చేయాలని, కార్మికుల ఉపాధిని నిలబెట్టాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బా రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మర్రిచెట్లపాలెంలో ఫ్యాక్టరీలు వద్ద కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కరోనా కాలంలోఫ్యాక్టరీలు సంక్షోభంలో కూరుకు పోయి కార్మికులు ఉపాధి కోల్పోయారని ఇప్పటికే అనేక ఫ్యాక్టరీలు మూతలు పడ్డాయని ఇప్పుడు గ్రానైట్ రాయల్టీని ప్రభుత్వ సంస్థ నుండి ప్రైవేట్ సంస్థలు అప్ప చెప్పటం వలన పెంచిన రాయాల్టీతోపాటు అనధికార వసూళ్లకు తెర లేపటం, పనికిరాని రాయి కూడా రాయల్టీ చెల్లించాలని యజమానులు మీద ఒత్తిడి తీసుకురావడం వలన అనేక ఫ్యాక్టరీలు మూతలు పడి తీవ్ర సంక్షోభం లోకి పోయి, వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోతారని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఫ్యాక్టరీ యజమానులు చర్చలు జరిపి సమ్మెను పరిష్కారం చేసి కార్మికుల ఉపాధిని నిలబెట్టాలని కోరినారు ఇప్పటికే సగం మంది కార్మికులు స్వగ్రామాలు,ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు స్థానిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# పిసిఆర్ పిఓఏ యాక్ట్ డిరెంసి సభ్యునిగా దాసరి ఇమ్మానియేలు




శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమిటీ

చీరాల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉండే (పిసిఆర్) పౌర హక్కుల సంరక్షణ చట్టం, (పిఓఏ) ఎస్సీ ఎస్టీ అత్యాచార నివారణ చట్టం కమిటీకి బాపట్ల జిల్లా విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ సభ్యునిగా మేలుకొలుపు వినియోగదారుల రక్షణ సంస్థ కార్యదర్శి దాసరి ఎంపికయ్యారు. జిల్లా విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ మొదటి సమావేశం జిల్లా కలెక్టర్, చైర్మన్ వి.వినోద్ కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. తనను జిల్లా విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ సభ్యునిగా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్‌కు సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులుగా ఎంపికైన వారికి నియామక పత్రాలను జిల్లా జాయింట్ కలెక్టరు జి.గంగాధర్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కమిటీ జిల్లా కలెక్టర్, ఎస్పీల సమక్షంలో జిల్లా అధికారులతో మూడు నెలలకు ఒకసారి సమావేశమై దళిత గిరిజనుల అట్రాసిటీ కేసుల గురించి పౌర హక్కుల సంరక్షణ గురించి చర్చిస్తుందని తెలిపారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు ఉంటుందని తెలిపారు. ఈ కమిటీ సభ్యునిగా ఉండడం ద్వారా మరింత మెరుగైన సేవలు అంకితభావంతో చేయడానికి అవకాశం లభించిందని తెలిపారు.

# వైయస్ జగన్ పర్యటన విజయవంతం చేయాలి : కదిరి బాబురావు



కనిగిరి, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర రీజనల్ కో- ఆర్డినేటర్ కురసాల కన్నబాబు,శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ అధ్యక్షతన వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర సమీక్షా సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పేదవాడికి మెడికల్ కళాశాలను మెడికల్ విద్యను అందుబాటులోకి తీసుకువస్తే చంద్రబాబు నాయుడు ఆ మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం చేయడం అన్యాయమని అన్నారు. అదేవిదంగా పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బలోపేతం చేయాలని అన్నారు. విశాఖ హుక్కు ఆంధ్రుల హక్కుగా భావించే విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం కోసం ఆనాడు ఎందరో ప్రాణ త్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తే కార్మికులు పక్షాన, ఉద్యోగుల పక్షాన వైఎస్సార్ పార్టీ నిలబడి పోరాటం చేస్తుందని అన్నారు. అదేవిధంగా ఈ నెల 9వ తేదీన జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కాలేజ్ సుదర్శన పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. సమావేశంలో రెవెన్యూ మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.